# రంగంపేట పీహెచ్‌సీకి కొత్తశోభ

- రూ.22 లక్షలతో మరమ్మతు పనులు
- మెరుగుపడనున్న సేవలు

కొల్చారం(నర్సాపూర్): 20 ఏళ్ల నాటి భవనం శిథిలావస్థకు చేరింది. శ్లాబుకు బీటలు వారి పెచ్చులూడాయి. దాని పైభాగం నుంచి వర్షపు నీరు దిగువకు దిగింది. దీంతో వైద్యసేవలు, మందులు నిల్వ చేసేందుకు వైద్య సిబ్బందికి ఇబ్బందులు తలెత్తాయి. ఇన్ని ప్రతికూల పరిస్థితుల నడుమ రద్దీగా ఉండే రోగుల సంఖ్య క్రమేణా తగ్గింది. అత్యవసర ప్రసవ సేవలు నిలిచిన పరిస్థితి ఇక్కడ ఎదురైంది. 24 గంటలు సేవలు అందించే ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం సగం పూటకే పరిమితమైంది. ఇదీ రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గతం. ఇప్పుడు నిధులు విడుదల కావడంతో నూతన హంగులతో సిద్ధమవుతోంది. మరలా పూర్వవైభవాన్ని సంతరించుకోనుంది.

**పనులు ప్రారంభం**

- శిథిలమైన భవనం స్థానంలో నూతన బిల్డింగ్ నిర్మాణం కోసం ఇక్కడి ప్రజాప్రతినిధులు,



ఆస్పత్రి లోపలి భాగం



రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ప్రజలు కొన్నేళ్ల పాటు డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించి నిధులు విడుదలయ్యాయి.

- ప్రస్తుత భవనానికి మరమ్మతు చేపడితే మరింత కాలం మన్నుతుందన్న జిల్లా వైద్యాధికారుల సూచనలు మేరకు ఈ ఏడాది ఏప్రిల్‌లో భవన మరమ్మతుల కోసం పంచాయతీరాజ్ నిధుల కింద రూ.22 లక్షలు విడుదల చేశారు.
- ప్రస్తుతం ఆరోగ్యం కేంద్రం పునరుద్ధరణ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. శ్లాబ్ మరమ్మతు చేపడుతున్నారు. పూర్తిస్థాయిలో ఆరోగ్య కేంద్రం ఫర్నిచర్ సిద్ధం చేసుకుంటున్నది.
- ఈ నెలాఖరు వరకు పనులు పూర్తి చేసి కేంద్రానికి పూర్వవైభవానికి తీసుకు రానున్నట్లు పంచాయతీరాజ్ ఏఈ ఇర్ఫాన్ హుస్సేన్ తెలిపారు.

### “24 గంటలు సేవలందించాలి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొదట్లో 24 గంటలపాటు సేవలందించేది. భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో అది కాస్తా రోజులో ఆఫ్ డేకే పరిమితమైంది. ఐదారేళ్లుగా రోగులు అత్యవసర సేవలకు ఇబ్బందులు పడుతున్నారు. ప్ర స్తుతం ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం పూర్తిస్థాయిలో పునరుద్ధరణ పనులు చేస్తున్నందున ఇక ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా వైద్యాధికారులు చొరవ తీసుకొని 24 గంటలపాటు సేవలందించేలా చూడాలి.

– కోరబోయిన మంజుల, ఎంపీపీ కొల్చారం

# అర్హులందరికీ పోడు పట్టాలు

నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నర్సాపూర్: జిల్లాలోని నర్సాపూర్, మెదక్ నియోజకవర్గాలకు చెందిన లబ్ధిదారులకు పోడు పట్టాలను మంత్రి హరీశ్‌రావు ఆధ్వర్యంలో శనివారం నర్సాపూర్‌లో పంపిణీ చేస్తామని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి చెప్పారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ... నర్సాపూర్ నియోజకవర్గానికి చెందిన 402 మంది, మెదక్ నియోజకవర్గానికి చెందిన 149 మంది లబ్ధిదారులకు పోడు పట్టాలు పంపిణీ చేస్తామన్నారు. పట్టాల పంపిణీ కార్యక్రమం సాయికృష్ణ ఫంక్షన్ హాలులో ఉంటుందన్నారు. కాగా వెల్దుర్తి మండలంలోని 20 మంది లబ్ధిదారులకు బీసీ కుల వృత్తుల వారికి ఆర్థిక సాయం పథకం కింద మంజూరు పత్రాలను ఎమ్మెల్యే, మంత్రి నర్సాపూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వద్ద అందజేసి పథకాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రితో పాటు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ సునీతారెడ్డి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్ ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి తదితరులు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

పాల్గొంటారని వివరించారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, శేఖర్, భిక్షపతి, నాగరాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాలకు చెందిన రైతులకు పోడు భూముల పట్టాలను శనివారం రాష్ట్ర ఆర్థిక వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు పంపిణీ చేస్తారని తహసీల్దార్ శ్రీనివాస్‌చారి తెలిపారు. నర్సాపూర్‌లోని సాయికృష్ణ ఫంక్షన్‌హాల్‌లో జరిగే సమావేశంలో అర్హులైన పోడు రైతులకు మంత్రి పట్టాలు ఇస్తారని అన్నారు. అల్లీపూర్ 35, పాంబండ 30, చండి 21, లింగోజిగూడలో 5 మంది రైతులకు పోడు పట్టాదారులను గుర్తించామని చెప్పారు.

## ప్రభుత్వ భూమిని కార్యాలయాలకు వినియోగించాలి



వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

తూప్రాన్: గ్రామంలోని ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగించాలని మాసాయిపేట మండలంలోని స్టేషన్ మాసాయిపేట్ గ్రామస్తులు శుక్రవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమ గ్రామ పరిధిలో సర్వే నంబర్ 433లో 17 గుంటల ప్రభుత్వ భూమి ఉన్నదన్నారు. ఇప్పటికే ఈ స్థలంలో ప్రాథమిక పాఠశాల, క్రీడాప్రాంగణం, పల్లె ప్రకృతి వనం, మినీ ఫంక్షన్ హాల్, అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హాల్‌లు నిర్వహణ జరుగుతున్నాయన్నారు. కాగా గ్రామ పంచాయతీ భవనం ప్రైవేట్ భవనంలో కొనసాగుతుందని తెలిపారు. కాగా ప్రభుత్వ భూమి 433లో జీఓ58 కింద సయ్యద్ తాహెర్, సయ్యద్ జావీద్ లకు 111 చదరపు గజాల భూమిని అధికారులు కేటాయించినట్లు తెలిపారు. ఈ స్థలాన్ని గ్రామ అవసరాలకు వినియోగించాలని, వారికి ఇచ్చిన పట్టాను రద్దు చేయాలని వారు కోరారు.

## ఘనంగా బోనాలు నిర్వహించాలి

తూప్రాన్: మున్సిపల్ పరిధిలో ఘనంగా బోనాల వేడుకలను నిర్వహించాలని మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం తూప్రాన్‌లో మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఆషాడబోనాల జాతర ఏర్పాట్ల కోసం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ నెల 16న ఉజ్జయిని మహంకాళికి బోనాలు, 17న రంగం, 18న గౌరమ్మ పూజలు, ఒగ్గుకథలు ఉంటాయని వేద పండితులు తెలిపారు. ఈ జాతరకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, నాయకులు మామిడి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేందర్‌గౌడ్

వెంకటేష్, సత్యలింగం, కుమ్మరి రఘుపతి, రవీందర్‌గుప్తా, లక్ష్మణ్, పురోహితులు రాజు, తదితరులున్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు

వెల్దుర్తి(తూప్రాన్): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలతో పాటు ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ జన్మదిన వేడుకలను మండల కేంద్రం మాసాయిపేటలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల ఫోరం నాయకులు విజయ్‌కుమార్, ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు మాసాయిపేట యాదగిరిమాదిగ ఆధ్వర్యంలో జెండా ఎగురవేసి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మధుసూదన్‌రెడ్డి, సిద్ధిరాములుగౌడ్, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర స్వామి, పరమేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలను నిర్వహించిన వారిలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు



మనోహరాబాద్(తూప్రాన్): ఆవిర్భావ వేడుకలో ఎమ్మార్పీఎస్ నాయకులు

సుధాకర్, కాళ్లకల్‌లో అధ్యక్షుడు వర్గంటి మురళి, నాయకులు అశోక్, కృష్ణ, మహేందర్, ఆంజనేయులు, నర్సింలు, భిక్షపతి , ప్రధాన కార్యదర్శి అశోక్, ఉపాధ్యక్షులు దర్మేష్, ఏర్ర యాదగిరి, వేణు, ఎల్లయ్య, సత్యం, పవన్, తిరుపతి, ప్రవీణ్, అరుణ్, నరేష్, యోగి తదితరులున్నారు.

### ఎమ్మెల్యేను కలిసిన గిరిజనులు



ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో గిరిజనులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఎనగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో దుప్పలకుంట చౌరస్తాకు చెందిన గిరిజనులు శుక్రవారం నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసినట్లు గిరిజన నాయకుడు జీవుల నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. తండా సమీపంలోని జగదాంబ,సేవాలాల్ దేవాలయాల అభివృద్ధి కోసం ఎండోమెంట్ ద్వారా సహాయం అందించాలని ఎమ్మెల్యేని కోరినట్లు వారు తెలిపారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో నిబ్యానాయక్, సుభాష్ వినోద్ లాల్, నర్సింలు,రవి నాయక్, గోవింద్ నాయక్, ప్రసాద్ నాయక్, గోపాల్ నాయక్, తదితరులు ఉన్నట్లు తెలిపారు.

## కుంట కాలువ కబ్జా

ఆందోళనలో రైతులు

వెల్దుర్తి(తూప్రాన్): మండలంలోని ఉప్పులింగాపూర్ గ్రామ శివారులోని మేలకుంట కాలువ ఆక్రమణకు గురవుతోంది. పొలం చదును పేరిట కాలవను ధ్వంసం చేసి యథేచ్ఛగా మడులుగా మార్చుకుంటున్నారు. తమ పొలాలకు నీరు అందదని దీంతో ఆయకట్టు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పలువురు రైతులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తపల్లి శివారులోని పంటపొలాల మీదుగా వర్షపు నీరు ఉప్పులింగాపూర్ శివారులోని మేలకుంట మీదుగా ఊర చెరువులోకి నీరు చేరుతుంది. నీటితీవ్రత ఎక్కువగా వచ్చే ఆవకాశం ఉండడంతో మేలకుంటలోకి ఉన్న కాలువ కూడా కొంచెం వెడల్పు అధికంగానే ఉంటుంది. కాగా ఏదులపల్లి



కుంట కాలువ ఆక్రమించి చదును చేసిన దృశ్యం

గ్రామానికి చెందిన కొందరు రైతులు కుంట కాలువను అక్రమంగా కబ్జా చేసి దర్జాగా ఆక్రమించేశారు. ఈ విషయమై ఉప్పులింగాపూర్ గ్రామానికి చెందిన పలువురు రైతులు వారించినా.. వారు పట్టించుకోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువను పునరుద్ధరించాలని రైతులు కోరుతున్నారు.

### పేరుకుపోతున్న చెత్త



కౌడిపల్లి(నర్సాపూర్): గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెతో కౌడిపల్లి మార్కెట్‌లో చెత్త పేరుకుపోయింది. గురువారం అంగడిలో వెలిసిన దుకాణాలు ఇతర వ్యర్థాలతో చెత్త ఏర్పడింది. కాగా ప్రతీ శుక్రవారం పంచాయతీ కార్మికులు చెత్తను శుభ్రం చేసేవారు. కార్మికులు సమ్మెలో ఉండటంతో చెత్త సేకరించలేదు.

### నార్సింగిలో రైస్‌మిల్లుల తనిఖీ



నార్సింగి రైస్‌మిల్లులో ధాన్యం బస్తాలు పరిశీలిస్తున్న అధికారులు

రామాయంపేట(మెఉదక్): నార్సింగి మండల కేంద్రంలో పలు రైస్‌మిల్లులను శుక్రవారం అధికారులు తనిఖీ చేశారు. ఈ మేరకు తహసీల్దార్ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారిణి బ్రహ్మాజీ సీఎంఆర్‌కు సంబంధించి హనుమాన్, శ్రీతిరుమల, న్యూ తిరుమల, యాదగిరి ట్రేడర్స్, సప్తగిరి రైసుమిల్లుల్లో స్టాక్‌తో పాటు రికార్డులను తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తనిఖీ చేశామని, వివరాలను కలెక్టర్‌కు నివేదిస్తామని తహసీల్దార్ పేర్కొన్నారు.

### ‘గీతా’ విద్యార్థుల ప్రతిభ

తూప్రాన్: ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల్లో తూప్రాన్ పట్టణంలోని గీతా జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో రాణించారు. ఎంపీసీలో లహరి, కౌసర్‌లు 467 మార్కులతో రాష్ట్ర స్థాయిలో రెండో స్థానాన్ని, బైపీసీలో అభినయశ్రీ 434 మార్కులతో జిల్లా ప్రథమ స్థానం, రాష్ట్ర స్థాయిలో 5వ స్థానం సాధించినట్లు గీతా కళాశాల కరస్పాండెంట్ ఆంజనేయులు, చైర్‌పర్సన్ ఉష, ప్రిన్సిపాల్ రాజు తెలిపారు.

## సంక్షిప్త వార్తలు

**◆ బాధిత కుటుంబాలకు సాయం**

శివ్వంపేట(నర్సాపూర్): అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పలు బాధిత కుటుంబాలకు జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా శుక్రవారం ఆర్థిక సాయం అందజేశారు. మండల కేంద్రం శివ్వంపేటకు చెందిన చింతకింది సాలమ్మ, కర్రే శాకమ్మ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో వారిని పరామర్శించి, రూ. 5 వేల చొప్పున ఆర్థిక సాయం నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్‌ఎస్ నాయకులు కొండల్, వెంకటేశ్, దావుద్, అశోక్, ఖాదీర్ ఉన్నారు.

**దామరచెరువులో..**

రామాయంపేట(మెదక్): మండలంలోని దామరచెరువు గ్రామంలో మృతి చెందిన ఏసుమణి కుటుంబ సభ్యులను శుక్రవారం మైనంపల్లి సోషల్ సర్వీసెస్ సభ్యులు పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. త్వరలో ఎంఎస్‌ఎస్‌వో చైర్మన్ మైనంపల్లి రోహిత్ బాధిత కుటుంబాలను కలుసుకుంటారని వారు పేర్కొన్నారు. సంఘం సభ్యులు శ్రీధర్‌రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, సాల్మన్, మిద్దె రాజు, శాంతికుమార్ పాల్గొన్నారు.

**◆ పోస్టల్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి**

పెద్దశంకరంపేట(మెదక్): పోస్టల్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బూర్గుపల్లి మాజీ సర్పంచ్ సరస్వతీ అన్నారు. శుక్రవారం గ్రామంలో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ గ్రూప్ ఆక్సిడెంట్ గార్డ్ 6కె కాంటెస్ట్‌లో భాగంగా అర్హులైన 26 మంది గ్రామస్తులకు ఉచితంగా రూ.399 వార్షిక ప్రీమియం పాలసీని చేయించారు. పోస్టాఫీస్ ఆధ్వర్యంలో పలు పాలసీలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీపీఎంలు మాణయ్య, రాఘవేందర్, గ్రామ పెద్దలు జనార్దన్, కోటయ్య, రవి, నారాయణ తదితరులున్నారు.

**◆ 13న విద్యాసంస్థల బంద్‌కు పిలుపు**

పెద్దశంకరంపేట(మెదక్): ఈ నెల 13న ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ అన్నారు. శుక్రవారం పెద్దశంకరంపేటలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్స్‌ను, ఫీజు రీయింబర్స్‌మెంట్స్‌ను విడుదల చేయాలన్నారు. పాఠశాలలు ప్రారంభమై నెల అవుతున్నా సమస్యలు తీరలేదన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు అరుణ్, శ్రీశైలం, భూమేష్, యాదయ్య తదితరులున్నారు.

**◆ వైద్య శిబిరం**

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో శుక్రవారం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి బీపీ, షుగర్ పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్టాఫ్ నర్స్ స్వప్న మాట్లాడుతూ.. 30 ఏళ్లు పైబడిన వారు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తిన పై నిర్ధారణ పరీక్షలు తప్పనిసరిగా చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం సంగీత, ఆశ వర్కర్లు కవిత, రాణి, తదితరులు పాల్గొన్నారు.

**◆ విద్యుత్‌లైన్‌లో మార్పు**

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రం చిన్నశంకరంపేట నుంచి మిర్జాపల్లి రహదారిపై ఉన్న విద్యుత్ లైన్‌ను ట్రాన్స్‌కో అధికారులు మార్చారు. శుక్రవారం మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసిన అధికారులు రోడ్డు పనులకు అటంకంగా మారిన విద్యుత్‌లైన్ మార్చారు. రోడ్డు వెడల్పు పనులు జరుగుతుండడంతో విద్యుత్‌లైన్ ప్రమాదకరంగా మారింది. దీంతో ఆర్‌అండ్‌బీ అధికారుల కోరిక మేరకు విద్యుత్‌లైన్ స్తంభాలను ఎత్తైనవి ఏర్పాటు చేసి లైన్‌ను మార్చారు. దీంతో మిర్జాపల్లి రహదారి పనులకు ఏర్పడ్డ అడ్డంకి తీరింది. రోడ్డు పనులు వేగంగా జరిగి వాహనదారుల ఇబ్బందులు తీరనున్నాయి.

**◆ గిరిజన గురుకులంలో 10న స్పాట్ అడ్మిషన్లు**

చేగుంట(తూప్రాన్): గిరిజన గురుకులంలో మిగిలిపోయిన ఇంటర్మీడియట్ సీట్ల భర్తీ కోసం ఈనెల 10న చేగుంట గిరిజన గురుకులంలో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు రీజినల్ కోఆర్డినేటర్ సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 10న చేగుంట గిరిజన గురుకులంలో బాలికల కోసం, 11న నర్సాపూర్ గిరిజన బాలుర కళాశాలలో బాలుర కోసం స్పాట్ అడ్మిషన్లు జరుగుతాయన్నారు. అడ్మిషన్లు పొందాలనుకునే విద్యార్థులు 11 గంటల లోపు ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయా గురుకులాలకు హాజరు కావాలని కోరారు.

### సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

చేగుంట(తూప్రాన్): మండల కేంద్రం చేగుంటకు చెందిన అంజయ్యకు ఎంపీపీ మాసుల శ్రీనివాస్ శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన అంజయ్యకు రూ.60 వేల సీఎం రిలీఫ్ ఫండ్‌ను ఎంపీ ప్రభాకర్ రెడ్డి మంజూరీ చేయించినట్లు తెలిపారు. దానికి సంబంధించిన చెక్కును మండల పరిషత్ కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్ రఘురాంలు, రవి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మెదక్‌జోన్: రాహుల్ గాంధీని చూస్తే మోదీకి వణుకు పుడుతుందని టీపీసీసీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ అన్నారు. శుక్రవారం గుజరాత్ హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ పట్టణంలోని హెడ్ పోస్టాఫీస్ వద్ద కాంగ్రెస్ నాయకులు బీజేపీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రధాని విధానాలు కార్పొరేట్లకు కొమ్ము కాసేలా ఉన్నాయని, అదానీకి దోచి పెట్టిన సొమ్ముపై కాంగ్రెస్ నేత రాహుల్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చిన్నశంకరంపేట వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ గొండ స్వామి, నాయకులు డాకి స్వామి, నాగిరెడ్డి, బోయని విక్రం, కాంగ్రెస్ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు షేక్ సల్మాన్, పట్టణ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సంజీవ్, బబ్లూ, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు డాకి నరేందర్, నవీన్, నాయకులు ఆమేర్, తేజ తదితరులు పాల్గొన్నారు.



పాపన్నపేట(మెదక్): నాగ్సాన్‌పల్లి కమాన్ వద్ద ..

పాపన్నపేట(మెదక్): ఏడుపాయల కమాన్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేశాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ రైతు అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవింద్ నాయక్, సంతోష్‌రెడ్డి, సతీశ్, నాగరాజు, ఖలీం, అబెద్, యాదగౌడ్, రవి, శ్రీనివాస్, దుర్గయ్య, కిష్టయ్య, ఆర్య, చందర్ ఉన్నారు.

## కొనసాగుతున్న కార్మికుల సమ్మె



శివ్వంపేటలో..



టేక్మాల్‌లో మోకాళ్లపై కూర్చోని నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

నర్సాపూర్: గ్రామ పంచాయితీ కార్మికులు తమ సమస్యల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం రెండో రోజుకు చేరింది. మండలంలోని గ్రామ పంచాయితీల కార్మికులు మండల ప్రజాపరిషత్ కార్యాలయ సమీపంలో సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె కొనసాగిస్తున్నారు. కార్మికులకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నాగరాజు, కాంగ్రెస్ నాయకులు ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌గుప్తా, మల్లేశ్, రిజ్వాన్, సురేశ్ సంఘీభావం తెలిపారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో పంచాయతీ కార్మికులు సమ్మె నిర్వహించారు.

టేక్మాల్(మెదక్): మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో మండలాధ్యక్షుడు మల్లయ్య, పంచాయతీ కార్మికులు పెంటయ్య, సదానందం, సుధాకర్, ఆశయ్య, మొగులయ్య, దుర్గమ్మ, గంగమ్మ, సత్యమ్మ, పులెందర్, వీరేశం, రాజు, ఏవన్, రత్నయ్య, దేవయ్య, బేతయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

వెల్దుర్తి(తూప్రాన్): మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో సీఐటీయూ మండలాధ్యక్షుడు పోచయ్య పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు నిర్వహిస్తున్న సమ్మెలో కార్మికుల సంఘం మండలాధ్యక్షుడు ఎల్లం, కార్మికులు నాగభూషణం, రెడ్డి రాజు, పద్మారావ్ పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలంటూ మండలంలోని పంచాయతీ కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మెలో మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికుల మండలాధ్యక్షుడు మల్లేశం, కార్మికులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి పంచాయతీ సిబ్బంది సమ్మెకు గజ్వేల్ నియోజకవర్గ తీన్మార్ మల్లన్న టీం సభ్యులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ కార్మికుల ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఆయా గ్రామాల పంచాయతీ కార్మికులున్నారు.

## క్లుప్తంగా

### మొక్కల సంరక్షణ అందరి బాధ్యత



చిలప్‌చెడ్(నర్సాపూర్): మొక్కలు పంపిణీ చేస్తున్న వినోదరెడ్డి, లక్ష్మీరెడ్డి

చిలప్‌చెడ్(నర్సాపూర్): నాటిన మొక్కలను సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని ఎంపీపీ వినోదరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు లక్ష్మీరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన చిలప్‌చెడ్‌లో వారు ఎంపీడీఓ శశిప్రభతో కలసి ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు తమ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలన్నారు. సమష్టి కృషితోనే హరితహారం లక్ష్యం నేరవేరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఎంపీఓ తిరుపతి, కార్యదర్శి కృష్ణ, సీసీ పురుషోత్తం, వార్డు సభ్యుడు రామకృష్ణ, సామెల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని గజగట్లపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మీనారవీందర్ ఆధ్వర్యంలో హరితహారం మొక్కలు అందించారు. శుక్రవారం గ్రామంలో హరితహారం కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ గ్రామంలో ఇంటింటికీ మొక్కలు అందజేశారు. అలాగే మండలంలోని భాగీరథపల్లిలో సర్పంచ్ దయానంద్ ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ చేశారు.

### బ్రహ్మగర్జన సభ విజయవంతం చేయాలి

రామాయంపేట(మెదక్): ఈనెల తొమ్మిదిన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్ స్టేడియంలో నిర్వహించనున్న బ్రహ్మగర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుల్యాకుల శ్రీనివాసశర్మ పిలుపునిచ్చారు. బ్రాహ్మణుల ఆత్మగౌరవం, హక్కుల సాధనే ధ్యేయంగా నిర్వహించనున్న ఈసభకు సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

పెద్దశంకరంపేట(మెదక్): హైదరాబద్‌లోని ఎల్‌బీనగర్ సరూర్‌నగర్ గ్రౌండ్స్‌లో నిర్వహించే బ్రహ్మ గర్జనను విజయవంతం చేయాలని రాష్ట్ర బ్రాహ్మణసంఘం సహాయ కార్యదర్శి గుడి చంద్రశేఖరశర్మ అన్నారు. బ్రాహ్మణుల ఆత్మగౌరవం, హక్కుల సాధనే ధ్యేయంగా నిర్వహించనున్న ఈ సభకు సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని వారు పిలుపునిచ్చారు.

### బాలల హక్కుల పరిరక్షణకు కృషి



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సంస్థ ప్రతినిధులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రమైన కౌడిపల్లిలో కార్వెడ్ కార్యాలయాన్ని(సెంటర్ ఫర్ యాక్షన్ రీసర్చ్ అండ్ పీపుల్స్ డెవెలప్‌మెంట్) స్వచ్ఛంద సంస్థను సంస్థ ప్రతినిధులు దుర్గమణి, మమత ప్రారంభించారు. ఈసందర్భంగా సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ.. కైలాష్ సత్యార్థి చిల్డ్రెన్స్ ఫౌండేషన్ సహకారంతో గ్రామాల్లో బాలల హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కార్వెడ్ సంస్థ ప్రతినిధులు సంధ్య, సత్యనారాయణ, నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### హెల్త్ సబ్‌సెంటర్‌కు నిధులు మంజూరు



మాట్లాడుతున్న రాజు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రం చిన్నశంకరంపేటలో హెల్త్ సబ్‌సెంటర్ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ. 20 లక్షలు మంజూరు చేసినట్లు శుక్రవారం మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పట్లోరి రాజు తెలిపారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మెదక్ జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల మంజూరు చేసిన సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, వెంకటేశం, పీఏసీఎస్ డైరెక్టర్ ఏమ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు చంద్రం, బీఆర్‌ఎస్ నాయకులు మహిపాల్‌రెడ్డి, రాధాకిషన్, వార్డు సభ్యులు దుర్గపతి, సత్యం, కుమ్మరి మహేశ్, ఆకుల దుర్గయ్య, మల్లేశం పాల్గొన్నారు.